క్లుప్తంగా

తీరు మారకుంటే చర్యలు తప్పవు

మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ



గుడివాడటౌన్: టిడ్కో ఇళ్ల కేటాయింపులు వారికి రుణసౌకర్యం కల్పించడం ఇతర రిజిస్ట్రేషన్ల వంటి పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక 35వ వార్డుకు చెందిన సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీ చేశారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల వివరాలు తెలుసుకున్నారు. పెన్షన్ల పంపిణీ, ఇతర సంక్షేమ పథకాలు అమలుకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్ను వసూళ్లు వేగవంతం కావాలని సూచించారు. సచివాలయ అడ్మిన్ శ్రీనివాస్, కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ప్రయోజనం



పెదముద్దాలి(పామర్రు): ప్రకృతి వ్యవసాయంతో భవిష్యత్‌లో రైతులకు మేలు జరుగుతుందని గ్రామ సర్పంచ్ బందెల జర్సీ శాంత కుమారి అన్నారు. మండల పరిధి కొమరవోలు యూనిట్‌లోని పెదముద్దాలి గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో కిచన్ గార్డెన్ పెంచాలన్నారు. పీఎండీఎస్ కిట్స్ రైతు భరోసా కేంద్రాలలో ఉంచామన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ పెద్దలు శ్రీధర్, మహిళా రైతులు పాల్గొన్నారు.

వైభవంగా శిఖర ప్రతిష్ఠాపన



తోట్లవల్లూరు: మండలంలోని పెనమకూరు గ్రామంలోని శ్రీ హనుమత్ లక్ష్మణ సీతా సమేత శ్రీకోదండ రామస్వామి దేవాలయ విమాన శిఖర పునఃప్రతిష్ఠ, ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం 7.37 గంటలకు ఆలయ విమాన శిఖర ప్రతిష్ఠ, ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ఠలు భక్తుల జయజయ ధ్వానాలతో జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన చేశారు. ఆయా కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు.

కబడ్డీలో విద్యార్థిని ప్రతిభ



మాధవి

పామర్రు(పమిడిముక్కల): అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి తమ హైస్కూల్ విద్యార్థిని ఎంపికైందని తాడంకి హైస్కూల్ హెచ్‌ఎం శారదా కాంత తెలిపారు. బుధవారం హెచ్‌ఎం వివరాలు వెల్లడించారు. హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న బాకి మాధవి ఫిబ్రవరి 27, 28 తేదీల్లో చిత్తూరు జిల్లా నగిరిలో జరిగిన అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి కబడ్డీ అండర్-14 బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపిక అయిందన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎంపికైన ఏకైక బాలికగా ప్రశంసలు అందుకుందని అన్నారు. విద్యార్థినిని, శిక్షణ ఇచ్చిన హైస్కూల్ పీడీ ఏపీ.రాజులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గుడివాడటౌన్: గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో గల గురుకుల పాఠశాల. జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.పద్మశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విభాగంలో 5వ తరగతి నుంచి, కళాశాల విభాగంలో జూనియర్ ఇంటర్‌లో చేరదలచిన వారు దరకాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, స్వయంగా కూడా ఈనెల 24వ తేదీలోగా కళాశాల కార్యాలయంలో అందజేయాలన్నారు. అభ్యర్థులకు ఏప్రిల్ 23న ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. 5వ తరగతి ప్రవేశానికి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, ఇంటర్మీడియెట్‌కు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయి. ఆసక్తిగల అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

పేదలకు వైద్యం మరింత చేరువ

- సీహెచ్‌సీగా పామర్రు పీహెచ్‌సీ
- 6 పడకల నుంచి 30 పడకల స్థాయికి వైద్యశాల
- మెరుగవనున్న వైద్య సేవలు
- త్వరలో కార్యరూపం



పామర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

పామర్రు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ప్రతి ఒక్కరికి సరైన విద్య మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తోంది. దీనిలో భాగంగా పామర్రులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా మార్పు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. దీని వలన నియోజకవర్గంలోని 2.20 లక్షల మంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సకాలంలో పొందే అవకాశం కలుగుతుంది. గతంలో ఎదైన పెద్ద వైద్యం చేయించుకోవాలంటే దూర ప్రాంతాలకు వెళ్లి వైద్య చేయించుకునే పరిస్థితి, కాని పామర్రులో సీహెచ్‌సీ ఏర్పడితే సర్జరీలు కూడా ఇక్కడే నిర్వహిస్తారు. దీనితో ప్రజలకు మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వస్తుందని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. సీహెచ్‌సీ ఏర్పాటుకోసం ప్రస్తుతం ఉన్న భవనాలకు అదనంగా పీహెచ్‌సీ ప్రాంగణంలో 15 సెంట్ల స్థలంలో కొత్తగా భవనాల నిర్మాణం చేసేందుకు అధికారులు సిద్ధం అవుతున్నారు.

సీహెచ్‌సీతో ప్రయోజనాలివీ...

పామర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటరుగా మార్చటం వల్ల ప్రస్తుతం ఉన్న 6 పడకల స్థాయి 30 పడకలకు పెరుగుతుంది. ప్రస్తుతం ఉన్న వైద్య అధికారులు సిబ్బందికి తోడుగా మరొక 38 మంది నిష్ణాతులైన వైద్యులను నియస్తారు. వీరి పర్యవేక్షణలో కమ్యూనిటీ హెల్త్ కేంద్రం నిర్వహణ ఉంటుంది. ఈ సీహెచ్‌సీ నిర్మాణానికి రూ.8.18 కోట్ల అంచనా విలువలతో అభివృద్ధిపనులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు.

అందుబాటులోకి ప్రత్యేక వైద్య నిపుణులు..

సీహెచ్‌సీలో స్పెషలిస్టులైన వైద్యులు అందుబాటులోకి వస్తారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్, గైనకాలజిషు, ఎనస్తీషియా, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్, జనరల్ సర్జన్, డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు నియమితులవుతారు. మెరుగైన సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి.

సీఎం జగన్‌కు ఎమ్మెల్యే కైలే విజ్ఞప్తి మేరకు..

నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో పామర్రు పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చాలని సీఎం జగన్‌ను పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేసి మంజూరు ఉత్తర్వులు ఇచ్చారు.

పేదలకు ఎంతో మేలు..



పామర్రులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హైల్త్ కేంద్రంగా మార్పు చేయటం ఎంతో సంతోషం. దీని వలన దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడే వారికి సత్వర వైద్య సహాయం అందుతుంది. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే పని లేకుండా పామర్రులోని మెరుగైన వైద్య సేవలు అందుతుంది.

– సూరవరపు కృష్ణ, పామర్రు

ప్రజలకు మెరుగైన సేవలు



నియోజకవర్గంలోని 105 గ్రామాల ప్రజలకే కాకుండా పరిసర ప్రాంతాలలోని ప్రజలకు కూడా ఉత్తమమైన మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుంది. నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో సర్జరీలు, ఆపరేషన్లు కూడా ఇక్కడే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్ల వలసిన అవసరం ఉండదు.

-పి.సుధారాణి, పీహెచ్‌సీ వైద్యురాలు, పామర్రు

సీఎంకు కృతజ్ఞతలు..



నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో ఉన్న పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్పుదల చేయాలని సీఎం జగన్‌మోహన్ రెడ్డిని కోరిన వెంటనే ఆదేశాలు జారీ చేసి పనుల నిర్వహణకు అనుమతులు ఇవ్వటం జరిగింది. ఇది నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన సీహెచ్‌సీ ఏర్పాటు వలన ప్రజలకు ఎంతో ఉపయుక్తం అవుతుంది. సుమారు రూ.8.18 కోట్లతో సీహెచ్‌సీ నిర్మాణం పనులు త్వరలో ప్రారంభించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

-కైలే అనిల్‌కుమార్, ఎమ్మెల్యే, పామర్రు

సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఆదేశం

నారాయణపురం, ప్రొద్దుటూరు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం



నారాయణపురంలో వృద్ధురాలికి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: స్థానిక సమస్యలపై ప్రజల విజ్ఞప్తులను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఆదేశించారు. గ్రామాల్లోని స్థానిక సమస్యల పరిష్కారినికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. మండలంలోని ఊటుకూరు శివారు నారాయణపురం, ప్రొద్దుటూరు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని నారాయణపురంలో జలజీవన్ మిషన్ నిధులతో రూ.36 లక్షల విలువ చేసే పనులకు భూమిపూజ చేసినట్లు చెప్పారు. ఈ నిధులతో ఫిల్టర్‌బెడ్, సంపు, పైపులైన్, 50 కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారు సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, సర్పంచ్ సుధాబత్తుల వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు దూసనపూడి లక్ష్మీకుమారి, పార్టీ నేతలు శీలం రామకృష్ణ, గుగ్గర్ల శ్రావణి, శింగనపల్లి రామకృష్ణ, జయమంగళ కాసులు, పేరే రామకృష్ణ, వీరమల్లు కొండలరావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, బొర్రా శేషుబాబు, కోమటి విష్ణువర్ధన్, దూసనపూడి ప్రభయ్యదాస్, సుధాబత్తుల శ్రీను, పేర్ని పృధ్వీ, ఎస్సై షణ్ముఖసాయి, ఆర్‌డబ్ల్యూస్, ఎలక్ట్రికల్, పంచాయతీరాజ్ ఏఈలు కృష్ణారావు, రవికుమార్, శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి విజయసారధి, వెలుగు ఏపీఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

పచ్చిరొట్ట ఎరువులతో మేలు



సొనారుద్రవరంలో ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థుల మానవహారం

కైకలూరు(కలిదిండి): వేసవికాలంలో భూతాప నివారణకు ప్రకృతి వ్యవసాయం ద్వారా పచ్చిరొట్ట ఎరువులను పొలాల్లో వేయటం ఉత్తమమని ప్రకృతి వ్యవసాయ డిజిటల్ సీఆర్‌పీ గౌతమ్ కుమార్ చెప్పారు. సొనారుద్రవరం గ్రామంలో నవధాన్యాల సాగు అవగాహన ర్యాలీ, శిక్షణ బుధవారం నిర్వహించారు. విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రకృతి వ్యవసాయంపై ప్రజలకు అవగాహన కలిగించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులు ఆచరించాలన్నారు. గ్రామ సర్పంచ్ నున్న రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు మహాలక్ష్మి, వీఆర్వో ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, రైతులు, విద్యార్థులు, ఎంటీ పృథ్విరాజు, ఐసీఆర్‌పీ గంగాభవానీ, ఐబీ ఐసీఆర్‌పీలు నాగలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.

పుట్టలాంబ జాతరకు సర్వం సిద్ధం

నేటి నుంచి జాతర



విద్యుత్ కాంతుల్లో అమ్మవారి ఆలయం

గుడివాడటౌన్ (నందివాడ):జనార్ధనపురంలోని శ్రీరేణుకాపుట్టలాంబ అమ్మవారి ఆలయ సంబరాలు గురువారం నుంచి ప్రారంభం కాను న్నాయి. సుమారు 250 సంవత్సరాల క్రితం కొండవీడు సంస్థానం పతనానంతరం నెల్లూరు ప్రాంతానికి చెందిన సరిపల్లి, కొండపల్లి వంశాల రెడ్లు జనార్ధనపురం, నందివాడ, లింగవరం, మహేశ్వరపురం ప్రాంతాల్లో స్థిరపడ్డారు. వారి వంశ దేవతగా అమ్మవారిని తీసుకువచ్చి జనార్ధనపురం గ్రామంలో చెరువు సమీపంలో ఉంచారు. అప్పటి నుంచి అమ్మవారి జాతరను ప్రతిఏటా ఘనంగా నిర్వహిస్తారు. పరిసర ప్రాంతాల అన్ని సామాజిక వర్గాల వారు ఈ ఆలయంలో మొక్కుబడులు చెల్లిస్తారు. ఇక్కడ అమ్మవారికి బలులర్పించడం కూడా జరిగేవి. ఐతే కొన్నాళ్లు ఈ జాతరలు నిలిచిపోయిన కారణంగా సామాజిక వర్గ పెద్ద ఐన కొండపల్లి బ్రహ్మానందరెడ్డిని ఈ జాతరలు తిరిగి కొనసాగించాలని గ్రామస్తులు కోరగా అందుకు ఆయన రేణుకాంబ అమ్మవారు బ్రాహ్మణ కన్యగా గుర్తింపు ఉందని, బలులు అర్పించడం నిలుపుదల చేస్తే సహకారం ఉంటుందన్నారు. దీంతో బలులు ఇవ్వడం నిలిపివేశారు. సుమారు 200 సంవత్సరాలుగా ఈ జాతరలు కొనసాగుతున్నాయి. గురువారం నుంచి ఉత్సవాలు ప్రారంభిస్తారు. 16వ తేదీ వరకు జాతరలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

రేపటి నుంచి కల్యాణోత్సవాలు

ముదినేపల్లి రూరల్: మండలంలోని సింగరాయపాలెం శ్రీలక్ష్మీనృశింహస్వామి కల్యాణోత్సవాలు ఈ నెల 3 నుంచి 9వరకు నిర్వహిస్తామని ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఉత్సవాలఆహ్వానపత్రికను స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)కు కైకలూరులోని ఆయన నివాసంలో అందజేశారు. 6 నుంచి 9వ తేదీ వరకు ఉత్సవాల ఉజరుగుతాయన్నారు. రోజూ రాత్రిసాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే డీఎన్నార్ ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారని చైర్మన్ మీగడ నెలబాలుడు పేర్కొన్నారు.

అమృతేశ్వరస్వామి ఉత్సవాలు...

సింగరాయపాలెంలోని శ్రీ గంగాపార్వతీసమేత శ్రీఅమృతేశ్వరస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలు ఈ నెల 4 నుంచి 7 వరకు నిర్వహిస్తామని ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ కంతేటి వరలక్ష్మి తెలిపారు. 4న స్వామి అమ్మవార్లను పెండ్లికుమారుడు, పెండ్లి కుమార్తెగా అలంకరిస్తామన్నారు. 5న రాత్రి స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవం ఉంటుందన్నారు. 6న రథోత్సవం, 7 పవళింపు సేవలతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.



ఎమ్మెల్యే డీఎన్నార్‌కు ఉత్సవాల ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఈవో, చైర్మన్

రీసర్వే పనుల పరిశీలన

పెదపారుపూడి: ప్రభుత్వం నిర్వహిస్తున్న రీసర్వే పనులను వేగవంతం చేయాలని రీసర్వే డీఐ జేజీబాబు అన్నారు. పెదపారుపూడి గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐ మాట్లాడుతూ ఏళ్లగా ఉన్న భూసమస్యలను పరిష్కరించాటానికి ప్రభుత్వం రీసర్వే చేస్తోందన్నారు. గ్రామంలో రీసర్వే అనంతరం ప్రభుత్వ భూములు, రైతుల భూములకు సరిహద్దు రాళ్లు వేస్తామని తెలిపారు. వీఆర్వో చాట్ల అజయ్‌కుమార్, సచివాలయ సర్వేయర్ జయరాంతదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలి

కైకలూరు: నియోజకవర్గ జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట జగనన్న హౌసింగ్ కాలనీలో లబ్ధిదారురాలు అంజలి గృహప్రవేశ మహోత్సవానికి ఆయన బుధవారం హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ అంద్రాజు రత్నమణి, మూలలంక సర్పంచ్ మహదేవ్ విజయబాబు,అంద్రాజు దుర్గారావు, కొల్లాటి నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు. కై కలూరు వైఎస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్‌లో ఆర్త హోమ్స్ ఏర్పాటు చేస్తున్న రెడీ మిక్చర్ ప్లాంట్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టారు. ఆర్త హోమ్స్ ఎండీ నారాయణరెడ్డి, హౌసింగ్ ఏఈ వాడవల్లి వెంకట సూర్య శేఖర్, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులు చైతన్య, రాహుల్ పాల్గొన్నారు.

5న 16 రోజుల పండుగ

కై కలూరు: స్థానిక భోగేశ్వరలంకలో పార్వతీ సమేత శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి వారి వార్షిక మహాశివరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా ఇటీవల ముగిశాయి. దీని నిమిత్తం ఈ నెల 5న దేవాలయం వద్ద 16 రోజుల పండుగ జరుగుతుందని ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. భక్తులకు దాతలు సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

వైభవంగా విగ్రహ పునఃప్రతిష్ఠ



కూచిపూడి(మొవ్వ): సనాతన సంప్రదాయాలు గ్రామాలకు శ్రీరామ రక్ష అని తుని తపోవనం పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి అన్నారు. సనాతన ధర్మాలతో గ్రామాలు వర్ధిల్లుతున్నాయని పేర్కొన్నారు. కూచిపూడిలోని శ్రీ గంగ, బాలాత్రిపురసుందరీ సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం విగ్రహాల పునఃప్రతిష్ఠోత్సవం ఘనంగా జరిగింది. సచ్చిదానంద సరస్వతి స్వామి పాల్గొని భక్తులకు అనుగ్రహ భాషణ చేశారు. తొలుత కూచిపూడిలోని శ్రీసిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళాపీఠాన్ని సందర్శించి అక్కడి విశేషాలను ప్రిన్స్‌పాల్ వేదాంతం రామలింగ శాస్త్రి ద్వారా తెలుసుకున్నారు. మచిలీపట్నానికి చెందిన శతాధిక ప్రతిష్ఠాచార్యుడు పూర్ణ దీక్షాపరుడు రాళ్లపల్లి ఆంజనేయశాస్త్రి బ్రహ్మత్వంలో శ్రీ గంగ, బాలాత్రిపుర సుందరీ సమేత రామలింగేశ్వర స్వామి వార్ల విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. మధ్యాహ్నం భక్తులకు అన్నసంతర్పణ జరిగింది. మొవ్వ, పమిడిముక్కల, ఘంటసాల మండలాల భక్తులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలి

యలమర్రు (పెదపారుపూడి): ఇంటి పన్ను వసూళ్లపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని ఈవోపీఆర్డీ ఎం.నాగిరెడ్డి ఆదేశించారు. యలమర్రు సచివాలయాన్ని బుధవారం పరిశీలించారు. ఈవోపీఆర్డీ మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 52 శాతం మాత్రమే చేశారన్నారు. ఈ నెలాకరుకు నూరు శాతం పన్నుల వసూళ్లు చేయాలన్నారు. గ్రామాల్లో తాగునీరు సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

లబ్ధిదారుల సంక్షేమమే లక్ష్యం

పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



గోపువానిపాలెంలో పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, పక్కన వలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారథులు



ఆసుపత్రిలో పెన్షన్ అందజేస్తున్న నాగలక్ష్మి

పామర్రు (పమిడిముక్కల): తెల్లవారక ముందే పెన్షన్ అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. పమిడిముక్కల మండలం గోపువానిపాలెం గ్రామంలో కన్వీనర్లు, గృహసారధులతో కలిసి అవ్వాతాతలకు పెన్షన్లను ఎమ్మెల్యే బుధవారం అందజేశారు. లబ్ధిదారుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు వారి పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రానున్న కాలంలో ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి మరొక సారి ఆశీర్వదించి మరలా ముఖ్యమంత్రి చేసేందుకు సంసిద్ధంగా ఉన్నారని అన్నారు. మండల కన్వీనర్ యలమంచిలి గణేష్, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్‌కంభపు రాంబాబు, మండల సచివాలయ కన్వీనర్ పరసా జగన్, గోపవానిపాలెం సచివాలయ కన్వీనర్‌లు కొలవెన్ను పద్మ, కనగల హరిబాబు, వల్లభనేని వీరభద్రరావు, దేవినేని బెనర్జీ, తాతినేని రామ్మోహన్‌రావు, దేవినేని అశోక్, సచివాలయం పరిధి గృహసారధులు, వలంటీర్లు పాల్గొన్నారు. సచివాలయాల మండల కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని పెన్షన్ లబ్ధిదారులకు సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారధులతో కలిసి పెన్షన్‌లను అందజేశారు. పామర్రు లోని చెన్ను వానిపురంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో కలిసి పెన్షన్‌లను పంపిణీ చేశారు. ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పామర్రు: స్థానిక ఎంపీడీవో వై.రామకృష్ణ మాట్లాడుతూ మండల పరిధిలో పెన్షన్ పంపిణీ 60 శాతం పూర్తయిందన్నారు. మండలంలో మొత్తం 7,827 పెన్షన్లు ఉండగా ఇప్పటి వరకు 4696 మందికి పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. మిగిలిన 40 శాతం కూడా ఈనెల 5వ తేదీ లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మొవ్వ: మొవ్వ మండలంలో కోడి కూయక ముందే వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ రథసారథులతో కలిసి అబ్ధిదారులకు పింఛన్లు అందించారు. మొవ్వ మండలంలో బుధవారం సాయంత్రానికి సుమారు 90 శాతం పింఛన్లు పంపిణీ చేశామని ఎంపీడీవో జి.సుధాప్రవీణ్ తెలిపారు. మండలంలో 21 గ్రామాల్లో 8,633 మందికి పింఛన్లు ఇవ్వాల్సి ఉండగా 7,925 మందికి తొలి రోజు అందజేశామని తెలిపారు.

ఆసుపత్రిలో పెన్షన్ పంపిణీ

గుడివాడటౌన్: ఇచ్చిన హామీని నిలబెట్టుకునే నాయకుడు జగన్ మోహనరెడ్డి అని నందివాడ గ్రామానికి చెందిన పుచ్చల హేమంత్‌కుమార్ తల్లి సుజాత అన్నారు. హేమంత్ కుమార్ డఫ్ అండ్ డమ్ దివ్యాంగుడు. జగనన్న పెన్షన్ నెలవారీ రూ.3 వేలు అందుకుంటున్నాడు. ఇటీవల అనారోగ్యానికి గురైన గుడివాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆ ప్రాంత 10వ క్లస్టర్ వలంటీర్ బెజ్జవరపు నాగలక్ష్మి ఆసుపత్రికి వెళ్లి ఉదయం 9 గంటలకు పింఛన్ ఇచ్చారు. దీంతో తల్లి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. జగన్ మోహనరెడ్డికి తమ కుటుంబం అన్ని వేళలా రుణపడి ఉంటామని ఆమె అన్నారు.

గుడివాడటౌన్: పట్టణ పరిధిలో 36 వార్డుల్లో 87.12 శాతం పెన్షన్‌ల పంపిణీ బుధవారం పూర్తయినట్లు మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 10,881 పెన్షన్లకు గాను 8,712 పెన్షన్లు తొలిరోజే బట్వాడా చేయించామని ఆయన తెలిపారు.

మండవల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో వలంటీర్లు పింఛన్‌ను పంపిణీ చేశారు. మండవల్లి, ప్రత్తిపాడు, కానుకొల్లు, అప్పాపురం గ్రామాల సర్పంచ్‌లు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఉదయం 4:30 గంటల నుంచి పర్యవేక్షించారు. కానుకొల్లు గ్రామానికి చెందిన వలంటీర్ రాయగిరి యామిని అవుటుపల్లి ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకున్న ఆరేపు నాగరాజు అనే దివ్యాంగుడికి స్వయంగా వెళ్లి పింఛన్ అందజేసింది. దీంతో ఆ దివ్యాంగుని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.